# ప్రజా ముచ్చట

తెలుగు దినపత్రిక

మా ప్రతీ అక్షరం – ప్రజల ముచ్చటే



PM ప్రజా ముచ్చట
తెలుగు దిన పత్రిక

**విలేకర్లు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఆర్.సి. ఇంఛార్జ్‌లు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.

అనుభవం, ఆసక్తిగలవారు **99086 89674** లో సంప్రదించగలరు



హైదరాబాద్ | శనివారం,మే3,2025 | ఎడిటర్: పండ్ల నాగరాజు | పేజీలు: 4 వేల: 1


### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

## వేగవంతం చేయాలి

- నిరు పేదలకే ప్రాధాన్యం ఇవ్వాలన్న మంత్రి
- నిర్మించే ఇళ్ల విస్తీర్ణం 600 చదరపు అడుగులు మించకూడదన్న మంత్రి
- అనర్హులని తేలితే నిర్మాణం మధ్యలో ఉన్నా ఇంటి కేటాయింపును రద్దు చేస్తాం
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అర్హులైన నిరుపేదలను గుర్తించడంలో జాప్యం చేయవద్దని, ఒకవేళ అనర్హులని తేలితే నిర్మాణం మధ్యలో ఉన్నప్పటికీ కేటాయింపును రద్దు చేస్తామని స్పష్టం చేశారు.నేడు సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి మంత్రి పొంగులేటి.. ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి, నీట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ గృహాల కేటాయింపు అత్యంత పారదర్శకంగా జరగాలని, జాబితా 1, 2, 3లతో సంబంధం లేకుండా అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి గృహాలను కేటాయించాలని దిశానిర్దేశం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి పొరపాట్లకు తావుండకూడదని, ఒకవేళ ఎవరైనా అనర్హులని తేలితే, నిర్మాణం మధ్యలో ఉన్నప్పటికీ వారి ఇంటి కేటాయింపును రద్దు చేస్తామని మంత్రి హెచ్చరించారు.ఎంపిక చేసిన లబ్ధిదారుల తుది జాబితాకు సంబంధిత జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రుల ఆమోదం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. నిర్మించే ఇళ్ల విస్తీర్ణం 600 చదరపు అడుగులు మించకూడదని, ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతాల్లో 500 ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.అలాగే, భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రంలోని 28 మండలాల్లో భూభారతి సదస్సులునిర్వహించనున్నట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు.

### చెరువు అభివృద్ధిలో పురోగతి

## కనిపించాలి...

- బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఏవీ రంగనాథ్ ఆదేశాలు
- కోర్టు ఆటంకాలు తొలగడంతో రూ.7 కోట్లతో ప్రభుత్వం పనులు చేపట్టిందని వెల్లడి
- వచ్చే బతుకమ్మ పండుగ నాటికి చెరువును సిద్ధం చేయాలని లక్ష్యం
- పనులకు ఆటంకాలు లేకుండా చూడాలని



హైదరాబాద్‌లోని బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతాన్ని సందర్శించనున్నారని, ఆయన పర్యటన నాటికి చెరువు అభివృద్ధి పనుల్లో గణనీయమైన పురోగతి కనిపించాలని ఆయన స్పష్టం చేశారు. కమిషనర్ రంగనాథ్ బతుకమ్మ కుంటలో జరుగుతున్న అభివృద్ధి పనులను నేడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.న్యాయస్థానం నుంచి అనుమతులు రావడంతో బతుకమ్మ కుంట అభివృద్ధికి ఉన్న ఆటంకాలు తొలగిపోయాయని, దీంతో రాష్ట్ర ప్రభుత్వం రూ. 7 కోట్ల నిధులతో చెరువు పునరుద్ధరణ పనులను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని కమిషనర్ తెలిపారు.



## చిలీ, అర్జెంటీనా తీరాల్లో భారీ భూకంపం...

- చిలీ, అర్జెంటీనా దక్షిణ తీరాలకు సమీపంలో భూకంపం
- రిక్టర్ స్కేలుపై 7.4గా తీవ్రత నమోదు
- చిలీలో సునామీ హెచ్చరిక జారీ, తీర ప్రాంతాల ఖాళీకి ఆదేశం
- అంటార్కిటికా, చిలీ తీరాలకు అలల తాకిడి ప్రమాదం

దక్షిణ అమెరికా దేశాలైన చిలీ, అర్జెంటీనాల దక్షిణ తీర ప్రాంతాల్లో శుక్రవారం నాడు భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.4గా నమోదైనట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే (%ఖూ+టా%) వెల్లడించింది. భూకంపం అనంతరం సునామీ హెచ్చరికలు జారీ కావడంతో చిలీ అధికారులు అప్రమత్తమై, తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఆదేశించారు.స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 9:58 గంటలకు (12.58 %+మీ%) ఈ భూకంపం వచ్చినట్లు %ఖూ+టా% తెలిపింది. అర్జెంటీనాలోని ఉషువాయా నగరానికి దక్షిణంగా 219 కిలోమీటర్ల దూరంలో డ్రేక్ పాసేజ్‌లో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. భూ అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతున ఇది సంభవించినట్లు ఏజెన్సీ పేర్కొంది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ భూకంపం వల్ల తక్షణమే ఎలాంటి ప్రాణ నష్టం లేదా గాయాలు సంభవించినట్లు నివేదికలు అందలేదని ఏపీ వార్తా సంస్థ తెలిపింది.

### రాష్ట్రానికి ఇది నవశకం

## చీకటిపై ఆశ గెలిచింది

- అమరావతిలో కీలక ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన
- రాష్ట్రానికి ఇది నవశకం, చీకటిపై ఆశ గెలిచిందన్న ముఖ్యమంత్రి
- ప్రధాని పర్యటన, ప్రసంగంపై సీఎం హర్షం, కృతజ్ఞతలు
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజధాని నిర్మాణంపై నిబద్ధత
- అమరావతి ప్రజల కలల ప్రతిరూపమని వ్యాఖ్య



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, అమరావతికి ఇది ఒక నవశకమని, చీకటిపై ఆశ గెలిచిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతిలో కీలక అభివృద్ధి పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తమ ఆహ్వానాన్ని మన్నించి, ఈ కార్యక్రమానికి విచ్చేసి, ప్రజా రాజధాని అభివృద్ధికి పునాది వేసిన ప్రధానమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని వెల్లడించారు. సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలు తమకంటూ ఒక రాజధాని ఉండాలని ఆశించారని, దాని కోసం పోరాడారని, ఆ స్వప్నాన్ని నిలుపుకున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రధాని మోదీ స్ఫూర్తిదాయక ప్రసంగం, రాష్ట్ర పురోగతి కోసం మరింత కష్టపడి పనిచేయాలనే తమ నిబద్ధతకు పునరుజ్జీవం కల్పించిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిరంతర మద్దతు, ప్రజలు ఆశించిన రాజధానిని నిర్మించగలమనే విశ్వాసాన్ని మరింత బలపరిచిందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.అమరావతి కేవలం కాంక్రీటు, ఉక్కు కట్టడం మాత్రమే కాదని, అది రాష్ట్ర ప్రజల కలలకు, ఆశయాలకు నిలువెత్తు నిదర్శనమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ప్రజల ఆశయాలను, ఆకాంక్షలను అందరం కలిసికట్టుగా నిజం చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు చంద్రబాబు ట్వీట్ చేశారు.



## సన్ రైజర్స్ ప్లే ఆఫ్ ఆశలు గల్లంతు...

- అహ్మదాబాద్ లో గుజరాత్ టైటాన్స్ ఐ సన్ రైజర్స్ హైదరాబాద్
- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న సన్ రైజర్స్
- 20 ఓవర్లలో 6 వికెట్లకు 224 పరుగులు చేసిన గుజరాత్
- 225 పరుగుల లక్ష్యఛేదనలో 6 వికెట్లకు 186 పరుగులే చేసిన సన్ రైజర్స్
- 38 పరుగుల తేడాతో హైదరాబాద్ టీమ్ ఓటమి

గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు 38 పరుగుల తేడాతో ఓటమి ఎదురైంది. గుజరాత్ నిర్దేశించిన 225 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 186 పరుగులు మాత్రమే చేయగలిగింది. యువ సంచలనం అభిషేక్ శర్మ (74) పోరాట పటిమ కనబరిచినా... అతనికి ఇతర బ్యాటర్ల నుంచి సరైన సహకారం లభించకపోవడంతో సన్‌రైజర్స్ విజయానికి దూరంగా నిలిచిపోయింది. ఈ ఓటమితో సన్ రైజర్స్ ప్లే ఆఫ్ ఆశలు దాదాపు గల్లంతయ్యాయి.అంతకుముందు, టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 224 పరుగుల స్కోరును నమోదు చేసింది.

### సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీ

## రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు

- నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీలకు నోటీసులు
- ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్‌పై వివరణ కోరిన కోర్టు
- కేసు తదుపరి విచారణ మే 7కు వాయిదా



నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఈరోజు నోటీసులు జారీ చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఈ కేసులో దాఖలు చేసిన చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం, దీనిపై వివరణ ఇవ్వాలని వారిని ఆదేశించింది.గతంలో సరైన పత్రాలు లేవన్న కారణంతో నోటీసుల జారీకి నిరాకరించిన కోర్టు, తాజాగా ఈడీ అభ్యర్థన మేరకు చర్యలు చేపట్టింది. చార్జిషీట్‌పై విచారణకు ముందు నిందితుల వాదనలు వినాల్సి ఉందని ఈడీ కోర్టుకు తెలిపింది. ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే ఈ నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను మే 7వ తేదీకి వాయిదా వేశారు.

## తెలంగాణలో అనుమతిలేని మదర్సాలు పెరుగుతున్నాయి

- జిన్నారం మదర్సాలో బీహార్ విద్యార్థులు, బంగ్లాదేశీయుల ప్రమేయంపై అనుమానం వ్యక్తం
- మదర్సాల వివరాలు, నియంత్రణపై సీఎంకు లేఖ రాయనున్నట్లు వెల్లడి
- విషయాన్ని గవర్నర్, కేంద్ర హోంమంత్రి దృష్టికి తీసుకెళతానని ప్రకటన



తెలంగాణ రాష్ట్రంలో అనుమతులు లేకుండా అనేక మదర్సాలు కార్యకలాపాలు సాగిస్తున్నాయని, వాటిపై ప్రభుత్వ నియంత్రణ కొరవడిందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, రాష్ట్రంలో కొత్తగా వెలుస్తున్న మదర్సాలలో ఎన్నింటికి అధికారిక అనుమతులు ఉన్నాయో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాయనున్నట్లు తెలిపారు.

# తాగి వాహనం నడిపాడు.... ఒకరోజు జైలు, రెండు వేల ఫైన్ పొందాడు

పెన్ పహాడ్ /ప్రజా ముచ్చట, మే 02: మద్య తాగి వాహనం నడిపి పట్టుబడిన వ్యక్తికి ఒకరోజు జైలు, రూ.2000 రూపాయల ఫైన్ కోర్టు విదించిన సంఘటన మండలమూలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై కస్తాల గోపికృష్ణ తెలిపి వివరాలు ప్రకారం మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన మేడమ్ రమణయ్య గత రెండు రోజుల క్రితం పోలీసు నిర్వహిస్తున్న రోజువారీ వాహన తనిఖీలో మద్యం సేవించి పట్టుపడగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు కింద నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా ఆ వ్యక్తికి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ బీ వీ రమణ ఒకరోజు జైలు, రూ. 2000 జరిమానా విధించినట్లు తెలిపారు... కాగా సూర్యాపేట సబ్ జైలుకు ఆ వ్యక్తిని తరలించారు...మద్యం సేవించి వాహనం నడపరాదని, రోడ్డు భద్రతా నియమాలు తప్పకుండా పాటించాలని ఎస్సై ఈ సందర్భంగా మండల ప్రజలకు సూచించారు.

# కాంటా వేసిన ధాన్యాన్ని తరలించేందుకు చర్యలు

**- నర్సరీల నిర్వహణపై నిర్లక్ష్యం వహించవద్దు: డి ఆర్ డి ఓ అప్పారావు**





పెన్ పహాడ్ / ప్రజా ముచ్చట, మే 02: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని వెంటనే కేటాయించిన మిల్లులకు తరలించేందుకు చర్యలు చేపట్టినట్లు సూర్యాపేట జిల్లా డిఆర్డిఓ వీవి అప్పారావు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామంలో సెర్ప్ ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పుస్తక నిర్వహణను తనిఖీ చేసి మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సజావుగా ధాన్యం కొనుగోలు చేయాలనీ, అకాల వర్షాలకు దాన్యం తడిసిపోకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు, సిబ్బందికి, కమిటీ సభ్యులకు సూచనలు అందించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన మిల్లులకు పంపి ట్రక్ షిట్ తీసుకొని ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుల ఖాతాలో 48 గంటల్లో డబ్బులు పడేలాగా చూడాలని కమిటీ సభ్యులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించిన రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని నర్సరీ, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, నర్సరీలో తాటి, ఈత మొక్కలతో పాటు క్యాస్వాల్టి రీప్లేస్మెంట్ లో భాగంగా ప్రైమరీ బెడ్ లో నారుతో పాటు బొప్పాయి, మునగ విత్తనాలను నాటాలని సూచించారు. మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయం లో సెర్ప్ సిబ్బంది, ఉపాధి హామీ స్త్రీనిధి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె. వెంకటేశ్వరరావు స్త్రీనిధి మేనేజర్ జ్యోతి, ఏవో అనిల్ కుమార్, ఏపీఎం అజయ్ నాయక్, ఏపీఓ రవి, ఈసీ మహేష్, విఓఏ విజయ, కమిటీ సభ్యులు రజిని, ఇందిరమ్మ, సుశీల, సీసీ పద్మావతి, ఆశ, స్వరూప,లత, సరోజ, సునీత, రమణ తదితరులు పాల్గొన్నారు....

# పొదిల సోములు మృతి సీపీఎంకి తీరని లోటు



పాలకవీడుప్రజాముచ్చట: పాలకవీడు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ గ్రామ సీనియర్ నాయకులు పొదిల సోములు (90) అనారోగ్యంతో మృతి చెందారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టయ్య లు స్థానిక నాయకులతో కలిసి సోములు పార్థివదేహం పై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకీడు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ అభివృద్ధికి సోములు విశేష కృషి చేశారని ఆయన మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు సిపిఎం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.

# సకలైశ్వర్య ప్రధాయిని శ్రీ పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన సేవ





**- అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 02శుక్రవారం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని జగదాచార్యులైన భగవద్ రామానుజాచార్యులు 1008 తిరునక్షత్ర మహోత్సవం లో భాగంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం శ్రీ సన్నిధి రామానుజాచార్య స్వామి వారికి నవకలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు.అనంతరం శ్రీ వారి పాదాల వద్ద ఉన్న శ్రీ త్రోవ భాష్యకార రామానుజ స్వామివారికి కూడా అభిషేకం నిర్వహించారు.శ్రీ విశ్వ వసు నామ సంవత్సరము ఉత్తరాయణం వైశాఖము శుక్ల పక్షములు వసంత ఋతువు పంచమి శుక్రవారం మే 2వ తేదీ కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో,విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నరు.

# పహల్గామ్ ఉగ్రదాడి మృతుడు మధుసూదన్ కుటుంబానికి మంచు విష్ణు ఆసరా

టాలీవుడ్ నటుడు మంచు విష్ణు మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. పహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన నెల్లూరు జిల్లా కావలికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ రావు కుటుంబ సభ్యులను ఆయన నిన్న పరామర్శించారు.మధుసూధన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంచు విష్ణు.. మధుసూధన్ భార్య కామాక్షి, వారి ఇద్దరు పిల్లలను ఓదార్చారు.

# వేవ్స్ లో నాగార్జున ఆసక్తికర వ్యాఖ్యలు...


**- ముంబై 'వేవ్స్' సదస్సులో పాల్గొన్న నటుడు నాగార్జున.**
**- పాన్ ఇండియా చిత్రాల విజయంపై ఆసక్తికర విశ్లేషణ**
**- లార్జర్ దేన్ లైఫ్ పాత్రలకే ప్రేక్షకుల ప్రాధాన్యత అని వెల్లడి**

ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున పాన్ ఇండియా చిత్రాల విజయంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ముంబైలో జరుగుతున్న 'వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్' (వేవ్స్)లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక తెలంగాణ స్టాల్‌ను నాగార్జున ప్రారంభించారు. అనంతరం కార్తి, ఖుష్బూ, అనుపమ్ ఖేర్‌లతో కలిసి 'పాన్ ఇండియా సినిమా' అనే అంశంపై జరిగిన చర్చా కార్యక్రమంలో తన విశ్లేషణను అందించారు.ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ, "'పుష్ప' సిరీస్ సినిమాలు తెలుగు రాష్ట్రాలతో పోలిస్తే ఇతర భాషల్లోనే ఎక్కువ వసూళ్లు రాబట్టాయి" అని గుర్తుచేశారు. నేటి తరం ప్రేక్షకులు హీరోలను 'పుష్పరాజ్', 'రాకీ' (కేజీఎఫ్), 'బాహుబలి' వంటి అసాధారణమైన, శక్తివంతమైన పాత్రల్లో చూసేందుకు ఎక్కువగా ఇష్టపడుతున్నారని, తాను కూడా అలాంటి పాత్రలనే ఇష్టపడతానని అన్నారు. కేవలం హీరోల ఎలివేషన్ మాత్రమే కాకుండా, బలమైన కథనం, కథ ఉండటం వల్లే ఈ చిత్రాలు భారీ విజయాలు సాధించాయని ఆయన స్పష్టం చేశారు. రాజమౌళి 'బాహుబలి' చిత్రాన్ని తెలుగులో నిర్మించినప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు దాన్ని ఆదరించారు" అని నాగార్జున పేర్కొన్నారు. ఒత్తిడి తగ్గించుకోవడానికి, తెరపై జరిగే మ్యాజిక్‌ను ఆస్వాదించడానికి చాలామంది సినిమాలను ఆశ్రయిస్తారని ఆయన వ్యాఖ్యానించారు.ఈ వేడుకకు అమీర్ ఖాన్, కరీనా కపూర్, విజయ్ దేవరకొండ వంటి ప్రముఖులు కూడా హాజరయ్యారు. గురువారం మొదలైన ఈ సదస్సు ఆదివారం వరకు కొనసాగనుంది.

# మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ..

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి
- భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి
- నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు
- అర్హుల కు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి






సిరిసిల్ల, మే02,భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు.గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు.నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు.ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు.600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు గజాల లోపు కట్టేలా చూడాలని అన్నారు.